విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

కలెక్టర్‌గా వెట్రిసెల్వి బాధ్యతలు

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరు జిల్లా కలెక్టర్‌గా కె.వెట్రి సెల్వి బాధ్యతలు స్వీకరిం చారు. బుధవారం కలెక్టరేట్ చేరుకున్న ఆమెకు జిల్లా అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. అనంత రం కలెక్టర్ ఛాంబర్లో ప్రవేశించి, బాధ్యతలు చేపట్టారు.బాధ్యతలు స్వీకరించిన జిల్లా కలెక్టర్ కె. వెట్రి సెల్వికు జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి ఎం. సూర్యతేజ డిఆర్వో డి.పుష్ప మణి, ఆర్డీవోలు ఎన్ ఎస్ కె ఖాజా వలి, కె.అద్దయ్య, కలెక్టరేట్ పరిపాలనాధికారి కె. కాశీ విశ్వేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, రెవెన్యూతదితర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్‌ను కలిసి పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తానని, అన్ని రంగాల్లో అభివృద్ధి పథాన నడిపిస్తానని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యత లకు అనుగుణంగా కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళతామని అన్నారు. జిల్లాలో తన ప్రాధాన్యతలను కలెక్టర్ తెలియజేసారు. పోలవరం ప్రాజెక్ట్ తన తొలి ప్రాధాన్యతన్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ ద్వారా ప్రజల ఫిర్యాదులను సత్వ రమే పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.ప్రజల తమ సమస్యలను నేరుగా తన ఫోన్ 9491041488 నెంబర్ కు తెలియజేయవచ్చన్నారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ఎస్పీ అజిత వేజెండ్ల, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి ప్రవీణ్ ఆదిత్య

విశాలాంధ్ర - భీమవరం : బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా జువ్వలపాలెం రోడ్డు నుండి డాక్టరు బి ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహిం చారు. అనంతరం బివి రాజు కాలేజీ ఆడిటోరియంలో జరిగిన సమా వేశంలో జిల్లా ఎస్.పి. అజిత వేజెండ్ల, జిల్లా జాయింటు కలెక్టరు సి.వి ప్రవీణ్ ఆదిత్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి. మాట్లాడుతూ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా చేయాలని, అధికారులు, పోలీసు శాఖకు యువత సహకరించాలని అన్నారు. మాదకద్రవ్యాల నియంత్రణకు జిల్లాలో కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నామన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చేస్తే ఎన్డీపీఎస్ చట్టం ప్రకారం శిక్షార్హులవుతారని అన్నారు. ఎటువంటి సమాచారం ఉన్నా వెంటనే తెలియజేయాలని వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు ముఖ్యంగా యువతను దృష్టిలో ఉంచుకుని జిల్లాలోని కళాశాలల్లో పోలీసు శాఖ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, యువత అవగాహన పెంచుకుని మంచి మార్గంలో పయనించాలని అజిత వెజెండ్ల అన్నారు. జిల్లా జాయింటు కలెక్టరు సి.వి.ప్రవీణ్ ఆదిత్య మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతిలో ఉందని, యువత మత్తు పదార్థాల వైపు మరలకుండా అందరికీ ఆదర్శంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల అలవాటుకు ఎవరూ బానిసలు కారాదని, యువత మేల్కొని ఆలోచన చెయ్యాలని సూచించారు. అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థు లతో జిల్లా ఎస్.పి, జిల్లా జాయింటు కలెక్టరు ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో సెబ్ ఏ.యస్.పి. ఏ.టి.వి.రవికుమార్, బివి రాజు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టరు యం. వేణు, వైస్ ప్రిన్సిపాల్ యం. శ్రీలక్ష్మి, స్టూడెంటు కో-ఆర్డినేటరు ఓ.రంగారావు, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలను సమర్ధవంతంగా నిర్వహించాలి

కలెక్టర్ కె. వెట్రి సెల్వి

విశాలాంధ్ర-ఏలూరు:ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల అమలులో సమర్ధవంతంగా విధులు నిర్వహించా లని కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సూపరింటెండెంట్లు, అధికారులు, సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ఏలూరు జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టరేట్ లోని వివిధ విభాగాల సెక్షన్ల అధికారులు, సిబ్బందితో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మెరుగైన పనితీరు ప్రదర్శించి వారికి కేటాయించిన అంశాలను సమయపాలనతోపాటు తమకు అప్పగించిన పనులను సమర్ధవంతంగా పూర్తిచేయాలన్నారు.ఫైల్స్ నిర్వహణ, నిర్ధేశిత నివేదికల సమర్పణలో ఎటువంటి జాప్యంలేకుండా సకాలంలో సంబంధించిన పనులు పూర్తిచేయాలని అన్నారు. కలెక్టరేట్ లోని ఎస్టాబ్లిష్ మెంట్, కో-ఆర్డినేషన్, మినిస్టీరి యల్ సెక్షన్, భూసేకరణ, తదితర విభాగాల అధికారులు, సిబ్బంది ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రాధాన్యత అంశాలను క్షుణంగా తెలుసుకొని ఏ రోజుకు ఆ రోజు నివేదికలను తయారుచేసి సమర్పించాలని తెలిపారు. సమావేశంలో డిఆర్ఓ డి. పుష్పమణి, ఎవో కె. కాశీవిశ్వేశ్వరరావు, సెక్షన్ సూపరింటెండెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కొల్లేరుకు శాశ్వత పరిష్కారం : కామినేని

విశాలాంధ్ర - కైకలూరు : కొల్లేరు సరస్సుకు శాశ్వత పరిష్కారం చేపడుతున్నట్టు ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు మాజీ మంత్రి కైకలూరు నియాజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్. సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ నియోజకవర్గంలోని గ్రామాలలో మంచినీటి సమస్య గురించి మరియు కొల్లేరు శాశ్వత పరిస్కారం గురించి పవన్ కళ్యాణ్ తో చర్చించి వారికి సంబంధిత సమస్యలపై వినతిపత్రం అందజేసానని దీనిపై సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటానని చెప్పినట్లు కామినేని శ్రీనివాస్ తెలిపారు.

విద్యుత్ దొంగలను ఉపేక్షించం

విద్యుత్ తనిఖీ విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధుకుమార్

విశాలాంధ్ర-ఏలూరు: విద్యుత్ అక్రమ వినియోగాలకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా (ఏలూరు సర్కిల్) విద్యుత్ అక్రమ వినియోగ నిరోధక విభాగం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే.మధు కుమార్ తెలిపారు. పెదవేగి మండలం లక్ష్మీపురం గ్రామంలో సూరెడ్డి వేంకటేశ్వర రావు, సూరెడ్డి సుభాషిణి అనే వ్యక్తులు విద్యుత్ అక్రమ వినియోగానికి పాల్పడు తున్నారని సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ దాడులపై ఏలూరులోని విద్యుత్ భవన్ కార్యాలయంలో అధికారులను మీడియా ప్రతినిధులు వివరణ కోరగా, పెదవేగి మండలం లక్ష్మి పురం గ్రామంలో జరిగిన దాడుల్లో అక్రమంగా విద్యుత్ వినియోగానికి పాల్పడుతున్న సూరెడ్డి వెంకటేశ్వరరావు, సూరెడ్డి సుభాషిణీలపై కేసులు నమోదు చేసినట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు కుమార్ తెలిపారు.

సహకారం ప్రక్షాళన

- ఐదేళ్లలో నిర్వీర్యమైన సహకార సంఘాలు
- పర్సన్ ఇన్‌చార్జిల నియామకానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు

విశాలాంధ్ర బ్యూరో-ఏలూరు : కొత్త ప్రభుత్వం కొలువు దీరగానే సహకార సంఘాల ప్రక్షాళనపై దృష్టి పెట్టింది. పి.ఎసీఎస్(ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు)లో కొనసాగుతున్న త్రీమెన్ కమిటీలను వెంటనే రద్దు చేస్తున్నట్లు ఆదేశాలిచ్చింది. రాజీనామాకు కొంతమంది వైసీపీ నేతలు ససేమిరా అన్నప్పటికీ ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాల ప్రకారం సాంకేతికంగా వారు పద వుల్లో లేనట్లే. ఆయా సొసైటీల్లో పర్సన్ ఇన్‌చార్జిల నియామకానికి సహకార శాఖ అధికారులు ప్రభు త్వానికి ప్రతిపాదనలు పంపారు. త్వరలోనే వారి నియామకం జరగనుంది.

ఎన్నికల సాంప్రదాయానికి తిలోదకాలు

2013లో చివరిసారి సహకార సంఘాలకు ఎన్నికలు జరిగాయి. షెడ్యూల్ ప్రకారం వాస్తవానికి 2018లోనే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాల్సి ఉండగా అప్పట్లో సొసైటీలో పాలక ర్గాన్ని ఏడాది కాలం పొడిగిస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. 2019లో వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి రాగానే ఎన్నికల సాంప్రదాయానికి తిలోదకా లిచ్చింది. సెవెన్ మెన్ కమిటీ, త్రీ మెన్ కమిటీ ల పేరిట వైసీపీ నేతలను సొసైటీలలోని పదవులలో నామినేటెడ్ ప్రాతిపదికన నియమిస్తూ వచ్చింది. ఆరు నెలలకు ఒకసారి వారి పదవీకాలం పొడిగించుకుంటూ వచ్చింది తప్పితే సొసైటీలకు ఎన్నికలు జరిపి పాలకవర్గాలను నియమించే ప్రయత్నం చేయలేదు. మధ్యలో ఒకటి రెండు సార్లు సహకార సంఘాలకు ఎన్నికలు అంటూ హడావుడి చేసి ఓటరు జాబితాలను కూడా సిద్ధం చేశారు. తర్వాత వాటిని పట్టించుకున్న పాపాన పోలేదు.

ఉద్యోగులపైనా వేధింపులు

అవినీతి ఆరోపణలే కాకుండా ఉద్యోగులను వేధించడంలో త్రీమెన్ కమిటీలు ఇష్టారీతిన వ్యవహ రించాయి. రాజకీయ కారణాలతో ఎప్పటినుంచో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించి వారి స్థానంలో వైసీపీ విధేయులకు పోస్టింగ్ ఇచ్చుకున్నారు. 2019 కన్నా ముందు సొసైటీలలో పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధీకరించేందుకు అప్పటి టీడీపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. తర్వాత వచ్చిన వైసీపీ ప్రభుత్వం పాత తేదీలు వేసి మరీ వారికి కొమ్ముకాసే ఉద్యోగులను క్రమబద్ధీకరించారన్న విమర్శలు అప్పట్లో వ్యక్తం అయ్యాయి. రుణాల పేరిట స్వాహా చేసిన మొత్తాలతో పాటు ఉద్యోగుల క్రమబద్ధీకరణ విషయంలో జరిగిన అవకతవకల విషయంలో సమగ్ర విచారణ దిశగా నూతన ప్రభుత్వం ప్రక్షాళన మొదలుపెట్టింది.

ఆడిట్ నివేదికలపై దృష్టి

ప్రతి ఏడాది సొసైటీలలో చేపట్టే ఆడిట్ నివేదిక వివరాలను గత ప్రభుత్వం గోప్యంగా ఉంచింది. ప్రస్తుతం కొత్త ప్రభుత్వం రావడంతో రాష్ట్రస్థాయి లోనే ఆ నివేదికలపై కదలిక ప్రారంభమైంది. ఆయా సొసైటీలలో వాటికి సంబంధించిన నివేదిక లపై తీవ్ర కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

పర్సన్ ఇన్‌చార్జిల నియామకం

సొసైటీలలోని కమిటీలన్నీ రద్దు కావడంతో సహకార సంఘాలలో పర్సన్ ఇన్‌చార్జిల నియామకానికి ప్రభుత్వానికి అధికారులు ప్రతిపాదనలు పంపారు. ప్రభుత్వం నుండి గ్రీన్ సిగ్నల్ రాగానే ఉద్యోగులు ఆయా పోస్టులలో కొలువు తీరనున్నారు. ఇక నూతన ప్రభుత్వం ప్రాధాన్యాల ప్రకారం సహకార సంఘాలకు ఎన్నికలు జరపడమా...లేదా.. అనేది త్వరలోనే నిర్ణయం కానుంది. అప్పటివరకు పర్సన్ ఇన్‌చార్జిల ద్వారా పాలన నడిపించనున్నారు. ఆయా సొసైటీలలో ఐదేళ్ల వ్యవధిలో పొందిన రుణాలు, ఆ పేర్ల వివరాలపై ఇప్పటికే నూతన ప్రభుత్వం వివరాలను సేకరించే పనిలో ఉంది. బాధ్యులపై చర్యలు తీసుకునే విధంగా కసరత్తు చేస్తోంది.

భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలి

కూటమికి ఏఐటీయూసీ విజ్ఞప్తి

విశాలాంధ్ర-గణపవరం: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ విజ్ఞప్తి చేశారు. పశ్చిమగోదావరి జిల్లా భవన నిర్మాణ కార్మికసంఘం కార్యవర్గ సమావేశం బుధవారం గణపవరం లోని సంఘ కార్యాల యంలో జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షుడు బోల్లాడ నాగరాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు, ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాల ఫలితంగా గత ఐదేళ్లలో భవన నిర్మాణ రంగం కుదేలయ్యిందని, కార్మికుల ఉపాధి తీవ్రంగా దెబ్బతిన్నదని అన్నారు. ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసిందని, భవన నిర్మాణ కార్మికుల వెల్ఫేర్ బోర్డును నిర్వీర్యం చేసిందని , బోర్డు నిధులను దారి మళ్లించిందని సోమసుందర్ గుర్తు చేశారు. ఇసుక ఉచితంగా ఇస్తామని, వెల్ఫేర్ బోర్డును పునరుద్ధరిస్తామని కూటమి నేతలు తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నారని దాంతో కార్మికులు కూటమి వైపు మొగ్గు చూపారని సోమసుందర్ తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దాది రామకృష్ణ మాట్లాడుతూ యూనియన్ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న వెల్ఫేర్ బోర్డును గత ప్రభుత్వం మూలన పెట్టడం విచార కరమని అన్నారు. కొత్త ప్రభుత్వం వచ్చినందున వెల్ఫేర్ బోర్డు పటిష్ఠత కోసం యూనియన్ కృషి చేస్తుందని అన్నారు. జిల్లా అధ్యక్షుడు బొల్లాడ నాగరాజు మాట్లాడుతూ కార్మికులంతా వెల్ఫేర్ బోర్డు సభ్యత్వాలను పునరుద్ధరించు కోవాలని, కొత్త సభ్యత్వాలను కూడా నమోదు చేయాలని కోరారు. జిల్లా కార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ మాట్లాడుతూ యూనియన్ పటిష్ఠంగా ఉంటేనే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. వెల్ఫేర్ బోర్డు లేకపోవడంతో ఇబ్బందుల్లో ఉన్న కార్మికులకు యూనియన్ ఆధ్వర్యంలో కొద్దిపాటి ఆర్థిక సహాయాలు చేయగలిగామని తెలిపారు. సమావేశంలో ఏఐటీ యూసీ జిల్లా నాయకుడు తాడికొండ శ్రీనివాస రావు, జిల్లా సంఘం ఉపాధ్యక్షులు కాజులూరి గోవర్ధనరావు, గంటా కంబేశ్వరరావు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మైలవరపు శ్రీ రామ్ బాబు , జిల్లా కోశాధికారి ఏడిద వాసు, జిల్లా కార్యవర్గ సభ్యులు కోడే సాయిబాలాజి, వంగా రాధాకృష్ణ, కొక్కిరిమెట్టి సత్తిబాబు, దెయ్యం పాండురంగారావు, గణపవరం సంఘం గౌరవాధ్యక్షుడు తోట సత్యనారాయణ, అధ్యక్షుడు సబ్బారపు నారాయణ రావు, కార్యవర్గ సభ్యులు బుద్దాల వెంకటరత్నం, మండేలా శ్రీను, సబ్బవరపు నాగేశ్వరరావు, అంబటి శ్రీను, తదితరులు మాట్లాడారు.

మానవత్వం చాటుకున్న కార్మికురాలు

విశాలాంధ్ర - పోలవరం : పోలవరం పంచాయతీలో గత కొన్ని సంవత్సరాలుగా మాడుగుల పెద్దింట్లు పారిశుద్ధ్య కార్మికురాలుగా పని చేస్తోంది. యధావిధిగా బుధవారం తెల్లవారు జామున తన పని తాను చేస్తుండగా రోడ్డు పక్కన రూ.20వేలు దొరికాయని తెలిపింది. ఆ దొరికిన నగదు మంగళ వారం రాత్రి పోల వరంలో రోడ్డుపై చిన్న బండి పెట్టుకుని క్రరీ పాయింట్ నడుపుతున్న వ్యక్తి తన అవసరాల కోసం ఒక వ్యక్తి దగ్గర వడ్డీ రూపంలో తీసుకున్నానని చెబుతున్నాడు. తీసుకున్న నగదు పోగొట్టుకుని బాధపడుతుండగా ఆ నగదు నాకు దొరికింది అంటూ మాడుగుల పెద్దింట్లు ఆ చిన్న వ్యాపారస్తుడికి ఇచ్చి తన మానవత్వాన్ని చాటుకుంది. దీంతో పోలవరం పంచాయతీ ప్రజలు కార్మికురాలికి అభినందనలు తెలిపారు.

సైడ్ డ్రైన్ల పూడికతీతకు మోక్షం

విశాలాంధ్ర -నూజివీడు :నూజివీడు పట్టణంలోని స్థానిక చిన్న గాంధీ బొమ్మ సెంటర్లో ఎన్నో ఏళ్లుగా పూడిక తీయడానికి నోచుకోని సైడ్ డ్రైన్లకు ఎట్టకేలకు మోక్షం లభించింది. రాష్ట్రగృహ నిర్మాణ శాఖ మంత్రి, నూజివీడు ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి నాలుగు రోజుల క్రితం నూజివీడు పట్టణంలో పర్యటన సందర్భంగా పట్టణ ప్రజలు ఈ డ్రైనేజ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావడంతో మంత్రి సారథి డ్రైన్లను శుభ్రపరచవలసిందిగా మునిసిపల్ అధికారులను ఆదేశించారు. దీంతో మున్సిపల్ అధికారులు తమ సిబ్బందితో డ్రైన్లలో పూడిక తీత పనులకు శ్రీకారం చుట్టారు.

శివపురం పాల కేంద్రంలో హైటెక్ మోసం

పాల రైతులకు తీవ్ర నష్టం

విశాలాంధ్ర-చింతలపూడి: హైటెక్ హంగులతో ....అధునాతన సాంకేతిక పరికరాలతో నడుస్తున్న ప్రముఖ పాల కేంద్రంలో 10 శాతం పాల రీడింగ్ నమోదు కాని పరిస్థితి. ప్రతి లీటరుకు నాలుగు రూపాయలకు పైగా రైతులు నష్టపోతున్నారు. మండలంలోని శివపురం గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా ప్రముఖ కంపెనీ అయిన హెరిటేజ్ వారు కొత్తగా గొప్పగా పెట్టిన పాల రీడింగ్ యంత్రాలు 10శాతం ఆపైన రీడింగ్ వచ్చిన పాలకు ఆన్ లైన్ లో పే స్లిప్ ఇవ్వలేని పరిస్థితి నెలకొంది.10 శాతం లోపు అయితేనే పే స్లిప్పు వస్తుంది. పాలు కొనుగోలు చేసే కంపెనీ ఏదైనా 10 శాతం పాల రీడింగ్ కు ఒక ప్రత్యేకత ఉంది.10శాతం వచ్చినప్పుడు అత్యధిక ధరను చెల్లిస్తూ ఉంటారు. అంత కన్నా పైగా వచ్చిన దానిని బట్టి రైతులకు పాల ధర ఇస్తారు. గడచిన రెండు రోజుల క్రితం వరుసగా రెండు రోజులపాటు ఒక రైతు పాలు 12- 13 శాతం రీడింగ్ వస్తుంటే దానికి పేస్లిప్ రాని పరిస్థితి ఏర్పడింది. దానిపైన కేంద్రం నడిపే వ్యక్తిని వివరణ అడగగా ఇక్కడ 10 శాతం రీడింగ్ వరకే నమోదు అవుతుంది అంతకన్నా మేము ఏమి చేయలేమన్నారు. ఈ సిస్టం ఒప్పుకోదు అన్నారు. కనీసం మరి 10 శాతం ఎందుకు నమోదు కావడం లేదు అని ప్రశ్నించగా....? మీరు చెప్పే మాట ప్రకారం నడిపించండి అని అడిగితే ఎక్కువ రీడింగ్ కి ఎవరైతే డబ్బులు ఇస్తారో అక్కడికి వెళ్లి పాలు పోసుకోండి ఇక్కడకు రావద్దు అంటున్నారు. మీ వద్దకు వచ్చే రైతులను మోసం చేస్తారా అంటే పెద్దగా మాట్లాడవద్దు అంటున్నారు. ఇదే విషయమై సదరు మేనేజర్ ను వివరణ కోరగా ఆయన చెప్పే సమాధానంలో కూడా మా చేతిలో ఏమీ లేదు అంతా పైవాళ్ళ చేతిలోనే ఉంది అంటున్నారు. మేము పై అధికారులకు ఫిర్యాదు చేస్తామంటున్నారు. హైటెక్ యంత్రాలను సాంకేతిక పరికరాలను చూపిస్తూ కాయ కష్టం చేసి పశువులను మేపుకు వచ్చి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి తీసిన పాలను పాల కేంద్రానికి తీసుకువెళ్తే ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ప్రశ్నిస్తే ఎదురుదాడి చేసే పరిస్థితి. జరుగుతున్న తప్పును సవరించడానికి రీడింగ్ ప్రకారం డబ్బులు ఇవ్వడానికి మాత్రం సిద్ధంగా లేని పరిస్థితి ఏర్పడిందని రైతులు వాపోతున్నారు. ఆన్ లైన్ మోసాలను అరికట్టాలని రీడింగ్ ప్రకారం రైతులకు ధర చెల్లించాలని పలువురు రైతులు కోరుతున్నారు.

ఏలూరు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి

పారిశుధ్య సిబ్బందికి ఎమ్మెల్యే బడేటి ఆదేశం

విశాలాంధ్ర-ఏలూరు: ఏలూరును పరిశుభ్రమైన నగరంగా తీర్చిదిద్దడానికి పారిశుధ్య సిబ్బంది చిత్తశుద్ధితో కృషి చేయాలని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశించారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యా లయంలో బుధవారం ఏలూరు కార్పొరేషన్ శానిటేషన్ విభాగం అధికారులు, సిబ్బందితో నగరంలో పారిశుధ్య నిర్వహణ తీరుపై సమీక్షించారు. ఈ సందర్భంగా వర్కర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల హయాంలో ఏలూరులో పారిశుధ్యం అధ్వానంగా మారిందన్నారు. ఇప్పుడు అధికారం చేపట్టిన తమ ప్రభుత్వం ప్రజల మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధా న్యత ఇస్తుందన్నారు. ఏలూరు రూపు రేఖలు మార్చేందుకు సౌందర్య వంతంగా నగరాన్ని తీర్చి దిద్దేందుకు తాను కూడా ప్రతిరోజు నగరంలో అన్ని డివిజన్లలో పర్యటిస్తానన్నారు. నగరంలోని 50 డివిజన్ల లో పారిశుధ్య సిబ్బందిని సమన్వయం చేసు కుంటూ ఏలూరును పరిశుభ్రంగా తీర్చిదిద్దడంలో మున్సిపల్ కమిషనర్, ఎంహెచ్ఓ ఇతర అధికారులు పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ బేగం, నగర కమిషనర్ సంక్రాంతి వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్

BAJAJ FINSERV

కార్పొరేట్ ఆఫీస్ : 3వ అంతస్తు, బజాజ్ ఫిన్‌సర్వ్ ఆఫ్ పూనె-అహ్మద్‌నగర్ రోడ్డు, విమన్ నగర్, పూనె-411014

బ్రాంచ్ ఆఫీస్ : బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్, 2వ అంతస్తు, కొండూరి స్క్వేర్, డి.నం. 36 7 14, కొండూరి వీధి, ఇన్నీస్ పేట, రాజమండ్రి-533102

సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు

ఎం/ఎస్ బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారిగా ఈ దిగువ సంతకం దారు ఈ క్రింద పేర్కొన్న రుణగ్రహీత(లు)/సహరుణగ్రహీత(లు) బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారి నుంచి హామీగాపెట్టిన ఆస్తిపై హోమ్ లోన్(లు)/లోన్(లు) కొరకు తీసుకున్న అసలు మొత్తం అలాగే దానిపై వడ్డీ, వ్యయం చేసిన ఇతర ఛార్జీలను తిరిగి చెల్లించటంలో విఫలమైన పర్యావసానంగా వారి రుణం(లు) ఫిబ్రవరి-01, 2020న నిరర్థక ఆస్తులుగా (ఎన్‌పిఏలుగా) మారిపోయినవి. ఇందుకనుగుణంగా సెక్యూరిటైజేషన్ అండ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క సెక్షన్ 13(2) మరియు దాని నిబంధనల క్రింద వివరిగా తెలిసిన వారి చిరునామాలకు నోటీసు (లు) పంపడమైనది. అయితే సదరు నోటీసులు అందజేయబడక తిరిగి పంపబడినవి. కనుక ఎప్పటికప్పుడు రుణ సౌకర్యాల కింద వినియోగించుకున్న బకాయిలను చెల్లించవలసిందిగా ఈ ప్రచురణ నోటీసు ద్వారా సదరు రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)కు ఇందు మూలముగా తెలియజేయడమైనది.

లోన్ ఎకౌంట్ నం./రుణగ్రహీత(లు)/సహ రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) యొక్క పేరు	హామీగాపెట్టిన/తాకట్టు/స్థిర ఆస్తి/నిర్బంధం విధించే ఆస్తి వివరాలు	డిమాండ్ నోటీసు తేదీ మరియు బకాయి మొత్తం
బ్రాంచ్: రాజమండ్రి లోన్ఎకౌంట్ నం: P467PBD5117502 1. శ్రీ రావి కిషోర్ రెడ్డి సి/ఓ. అబ్బులు రెడ్డి, ఆర్/ఓ. 1-66 వేములూరు గ్రామం, కొవ్వూరు మండలం, వేములూరు, పశ్చిమ గోదావరి, ఆంధ్రప్రదేశ్-534250. సంప్రదించు నం:9676921687,ఇ-మెయిల్ ఐడి: VICKY2280AMC@GMAIL.COM మరియు ఆర్.ఎస్.నం. 75/2ఏ డి.నం. 1-68, అసెస్‌మెంట్ నం.63, వేములూరు గ్రామం, వేములూరు గ్రామపంచాయతీ ఏరియా, కొవ్వూరు మండలం, కొవ్వూరు ఎస్ఆర్ఓ, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్-534350 నందు కూడా. 2. ప్రతిభ బండి సి/ఓ. భర్త ఆర్. రావి కిషోర్, ఆర్/ఓ. 1-66 కొత్తపేట, వేములూరు, పశ్చిమగోదావరి, ఆంధ్రప్రదేశ్-534250. ఇ-మెయిల్ ఐడి: VICKY2280AMC@GMAIL.COM.	ఉమ్మడి ఏరియాల్లో దామాషా వాటాతో పాటు ఆంధ్రప్రదేశ్-534350, పశ్చిమగోదావరి జిల్లా, కొవ్వూరు మండలం, కొవ్వూరు ఎస్ఆర్ఓ, వేములూరు గ్రామపంచాయతీ ఏరియా, వేములూరు గ్రామం, ఆర్.ఎస్.నం. 75/2ఏ డి.నం.1-68, అసెస్‌మెంట్ నం.63 యొక్క ఆస్తి యావత్తు. (ఏరియా కొలత - 411 చదరపు గజాలు) సరిహద్దులు: తూర్పు: కూచిపూడి సూర్యారావుకు చెందిన ఇల్లు మరియు స్థలం, పడమర: ముళ్లపూడి రంగారావుకు చెందిన కాంపౌండ్ గోడ, ఉత్తరం: పంచాయతీ రోడ్డు, దక్షిణం: ముళ్లపూడి రంగారావుకు చెందిన స్థలం.	06.06.2024 రూ. 39,70,580/- (ముప్పై లక్షల డెబ్బై వేల ఐదువందల ఎనభై రూపాయలు మాత్రమే)

అందజేయబడని నోటీసు(లు)కు ప్రత్యామ్నాయంగా ఈ చర్య తీసుకోబడుచున్నది. ఈ నోటీసు ప్రచురించబడిన 60 రోజులలోగా పైన డిమాండు చేయబడిన బకాయి మొత్తాన్ని భవిష్యత్తు వడ్డీతో చెల్లించవలసిందిగా పైన ప్రస్తావించబడిన రుణగ్రహీత (లు)/సహరుణగ్రహీత(లు)/హామీదారు(లు) లకు సూచించడమైనది. మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే (బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కి అందుబాటులో ఉన్న ఇతర పరిష్కార హక్కులకు భంగం కలగకుండా) సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం హామీగా పెట్టిన ఆస్తులు/తనఖా పెట్టిన ఆస్తి స్వాధీనం చేసుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడతాయి. పైన ప్రస్తావించబడిన ఆస్తులపై బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఛార్జి కలిగియున్నందున పైన పేర్కొన్న వ్యక్తులు ఎటువంటి అన్యాక్రాంతాలకు, థర్డ్‌పార్టీ ప్రయోజనాన్ని సృష్టించడానికి ప్రయత్నించరాదని కూడా సూచించడమైనది.

తేది : 27-06-2024, ప్రదేశం : రాజమండ్రి సం/- అధీకృత అధికారి, ఎం/ఎస్. బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

నీటి కోసం అవస్థలు

విశాలాంధ్ర-లింగపాలెం: కలరాయగూడెంలో కొన్ని ప్రాంతాలకు మంచినీటి సరఫరా లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రాంతానికి సరఫరా చేసే బోరులోని మోటారు పాడవడం వల్ల నీటి సరఫరా నిలిచింది. కొత్త మోటారు అమర్చటానికి దాదాపు ఒక లక్ష రూపాయలు ఖర్చవుతుంది. నిధుల కొరత వల్ల మోటారును అమర్చడంలో జాప్యం అవుతుందని పంచాయతీ సిబ్బంది అంటున్నారు. ప్రజలు తాగునీటి కోసం పొలాల్లో ఉన్న బోర్ల వద్దకు వెళ్లి తెచ్చుకుంటున్నారు. పంచాయతీ వారు బుధవారం మొబైల్ ట్యాంకరు ద్వారా నీటిని సరఫరా చేశారు. సరఫరా చేసే నీరు సరిపోక పోవడం వల్ల ఇతర పనులు మానుకొని మొబైల్ ట్యాంకరు సరఫరా చేసే నీటి కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. అధికారులు స్పందించి శాశ్వతంగా నీటి ఎద్దడి లేకుండా పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

విద్యార్థి దశ నుండే మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - కైకలూరు : కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు ఆధ్వర్యంలో లో కైకలూరు టౌన్ పట్టణ ప్రాంతంలో ఉన్న విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థిని విద్యార్థులకు మాదక ద్రవ్యాల వాడకం వలన కలిగే నష్టాలపై అవగాహనా కార్యక్రమం, పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ ఆకుల రఘు విద్యార్థులకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళి పురోభివృద్ధికి పెనుభూతమైన గంజాయి ఇతర మాదక ద్రవ్యాల వినియోగం వలన యువత అనారోగ్యం పాలవుతోందన్నారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు లేకుండా ప్రభుత్వం పటిష్ట ఏర్పాట్లు చేస్తోందని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కైకలూరు టౌన్ పోలీస్ సిబ్బంది,గ్రామ మహిళా సంరక్షణా కార్యదర్శిలు కైకలూరు గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ కె.సుజాత, వైస్ ప్రిన్సిపల్ డి.ఉదయ్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర -నూజివీడు :అంతర్జాతీయ మాదకద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా నూజివీడు ట్రిబుల్ ఐటీలో విద్యార్థులతో ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. నూజివీడు ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఆధ్వర్యంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో నూజివీడు డిఎస్పి లక్ష్మయ్య పాల్గొని విద్యార్థులకు మాదకద్రవ్యాలు వల్ల కలిగే నష్టాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో అధికారి వెంకటరమణ, ట్రిపుల్ ఐటి ఏవో చంద్రశేఖర్, నూజివీడు సీఐలు మూర్తి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

బాల్యం నుండే విద్య పట్ల శ్రద్ధ ఉండాలి

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : స్థానిక 14వ వార్డు నవ్వారు పేటలో బన్సీలాల్ ఎలిమెంటరీ స్కూల్‌లో విద్యార్థులకు స్టూడెంట్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొర్రెల శ్రీధర్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశ నుండే విద్య పట్ల శ్రద్ధ కలిగి ఉండాలన్నారు. అటువంటి విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. ప్రైవేటు పాఠశాలలో కూడా కల్పించలేని వసతులు, అన్ని రకాల మౌలిక వసతులైన నాణ్యమైన చదువు, పాఠ్యపుస్తకాలు,రాత పుస్తకాలు, భోజనం, వస్త్రాలు,బ్యాగులు, బూట్లు, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు అందించబడుతున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపి వారి ఉజ్వల భవిష్యత్తుకు సహకరించా లన్నారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డు తెలుగుదేశం, జనసేన, భాజపా కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రామకృష్ణ కుటుంబానికి పరామర్శ

విశాలాంధ్ర - కామవరపుకోట : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కామవరపుకోట విశాలాంధ్ర విలేఖరి తాడిగడప రామకృష్ణ కుటుంబాన్ని జంగారెడ్డిగూడెం సీఐ పి.రాజేష్ పరామర్శించి ఓదార్చారు. రామకృష్ణ మృతికి ప్రగాఢ సంతాపం తెలిపి వారి కుటుంబ సభ్యులందరికీ సానుభూతి వ్యక్తం చేశారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-నరసాపురం: స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో మున్సిపల్ కమిషనర్ సమావేశం అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు మలేరియా,డెంగూ,చికెన్ గున్యా వ్యాధులు పట్టణంలో ప్రబలకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తపై సమీక్షించారు. పురపాలక సంఘ ప్రజారోగ్య సిబ్బంది డ్రైనేజీలు రెగ్యులర్ గా నీరు నిలువ లేకుండా క్లీన్ చేసి ప్రతీ రోజు స్ప్రేయింగ్, బ్లీచింగును. మురుగునీటి నిల్వల వద్ద చల్లించాలని ఆదేశించారు. డ్రైనేజీల వద్ద త్రాగునీటి పైపులైను ఏదైనా లీకేజీలు ఉన్న సంబంధిత సిబ్బందికి వెంటనే తెలియచేయాలని శానిటరీ సెక్రటరీలకు, సిబ్బందికి సూచించారు. త్రాగునీటి పైపులైన్లు రెగ్యులర్ గా లీకులు కాకుండా పర్యవేక్షించి రెగ్యులర్ గా వాటరు సాంపిల్స్ తీసి పరీక్షకు పంపాలని ఇంజనీరింగు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కమిషనరు డాక్టర్ కె. వెంకటేశ్వరరావు, .యు.పి.హెచ్.సి.డాక్టర్ సత్యభూషణ్. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఆర్.రమేష్ బాబు, శానిటరీ ఇన్ స్పెక్టర్లు ప్రభాకర అప్పారావు,హెల్త్ అసిస్టెంటు సాయి, అసిస్టెంట్ ఇంజనీరు వై. సునీల్ కుమార్ పాల్గొన్నారు.

భవిష్యత్తు మనదే

విశాలాంధ్ర -నరసాపురం: పరాజయం పొందామని భయాందోళన వద్దని, రానున్నవన్నీ మంచి రోజులేనని మాజీ ఎమ్మెల్యే ముదునూరి ప్రసాద్‌రాజు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం జరిగిన నియోజకవర్గ స్థాయి సమావేశంలో ఆయన కార్యకర్తలను చైతన్య పరిచారు. ఓటమికి గల కారణాలను వెలికి తీయవద్దని ప్రజలతో మమేకమై పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. భవిష్యత్తు రోజులలో పార్టీకి మంచి రోజులు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కార్యకర్తలు, నాయకులు తమ తమ మనోభావాలను వ్యక్తం చేశారు. ఈ సమావేశానికి నియోజకవర్గ పార్టీ క్యాడర్ తరలివచ్చారు.

ఆదిత్యలో ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

విశాలాంధ్ర - గండేపల్లి : గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్, టెక్నాలజీ కళాశాలలో ఇంజనీరింగ్ నందు కంప్యూటర్ సైన్స్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు రోజులు ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ "డేటా హ్యాండ్లింగ్, ప్రీ-ప్రాసెసింగ్, ఎనాలిసిస్ , విజువలైజేషన్ యూజింగ్ పైథాన్" విజయవంతంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ తెలిపారు. ఈ సందర్భముగా ఎన్ఐటి నాగాలాండ్ సిఎస్ఇ విగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్న డా బి నాగరాజు, ఆదిత్య కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ మరియు టెక్నాలజీ కళాశాలలో సిఎస్ఇ విభాగంలో ప్రొఫెసర్‌గా సేవలు అందిస్తున్న డా ఆర్‌వి ఎస్ లలిత డేటా సైన్స్, డేటా హ్యాండ్లింగ్, ట్రాన్స్ఫర్ లెర్నింగ్ తదితర అంశాల గురించీ బోధించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ అకడెమిక్స్ డా పిఎస్‌వివిఎన్ రవి కుమార్, హెచ్‌ఓడి డా సీహెచ్‌వివిఎస్ ఎన్ మూర్తి, కన్వీనర్ డా ఎం అనిల్ కుమార్, కోఆర్డినేటర్ జి మౌనిక మరియు వివిధ విభాగాలకు చెందినా అధ్యాపకులు పాల్గొన్నారు.

కాలినడకన మెక్కుతీర్చుకున్న నల్లిమిల్లి అభిమానులు

విశాలాంధ్ర - పెదపూడి/అనపర్తి : ఎమ్మెల్యేగా నల్లమిల్లి రామకృష్ణారెడ్డి విజయం సాధిస్తే అన్నవరం సత్యనారాయణ స్వామి దర్శనానికి కాలినడకన వస్తామని కూటమినేతలు, అభిమానులు మొక్కు కోగా, ఎమ్మెల్యేగా ఆయన విజయం సాధించింది. దీంతో బుధవారం అనపర్తి కెనాల్ రోడ్‌లో గల శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద నుండి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి జెండా ఊపగా కాలి నడకన టిడిపి రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి మామిడిశెట్టి శ్రీను, అభిమానులు అన్నవరం బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), మల్లిడి శ్రీనివాసరెడ్డి (వైజాగ్ శ్రీను), ఓగిరెడ్డి రాధ, ఇంకా కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బాల్య వివాహాల అనర్థాలపై కళాజాత

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని లింగంపర్తి గ్రామంలో ప్రత్తిపాడు ఐసిడిఎస్ అధికారి లక్ష్మి ఆధ్వర్యంలో బాల్య వివాహాల వలన అలిగే నష్టాలపై కళాజాత కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ అధికారి లక్ష్మి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని ఎవరైనా బాల్య వివాహాలు చేస్తే చట్టరిత్యా తగు చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు. బాల్యవివాహాలు చేయడం ద్వారా అతి చిన్న వయసులోనే గర్భం దాల్చడం, డెలివరీ సమయాలలో శిశు మరణాలు, మాతృ మరణాలు సంభవించడం జరుగుతుందని అన్నారు. కావున బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే అట్టి సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ వరలక్ష్మి, సూపర్వైజర్ సూర్య కుమారి, అంగన్వాడి వర్కర్స్, తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి : ఎంఈఓ

విశాలాంధ్ర - ఏలేశ్వరం : మండలంలోని పేరవరం గ్రామంలో విద్యా ప్రవేశం, నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా మండల విద్యాధికారిని వరలక్ష్మి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులతో బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వరలక్ష్మి మాట్లాడుతూ విద్య ఆవశ్యకతను తెలియజేస్తూ ఇంటింటికి వెళ్లి విద్యార్థులను బడికి రప్పించుట, బడి ఈడు కలిగిన పిల్లలందరినీ బడిలో చేరే విధంగా పిల్లలను బడికి పంపించాలని తల్లిదండ్రులను ఎంఈఓ కోరారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న వివిధ రకాల వస్తువులు వాటి వివరాల గురించి ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే గంగాభవాని, పి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు సుందర్ రావు, శ్రీను, సత్యవేణి పాల్గొన్నారు.

విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం ఏలేశ్వరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రత్తిపాడు మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రపంచ మాదక ద్రవ్య వ్యతిరేక దినోత్సవం-అక్రమ రవాణా అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ప్రత్తిపాడు కోర్టు ప్యానల్ అడ్వకేట్లు బుగత శివ, అవసరాల దేవి పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల సరఫరా చట్టరీత్యా నేరమని, విద్యార్థులు ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. చట్ట ప్రకారం మాదకద్రవ్యాలు రవాణా చేస్తే కఠిన శిక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని వారు పేర్కొన్నారు. విద్యార్థి జీవితం చాలా ఉన్నతమైనదని, చట్టాల పట్ల అవగాహన కల్పించుకొని, సమాజ అభివృద్ధిలో విద్యార్థులు భాగమవ్వాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు కోర్టు ప్యానెల్ అడ్వకేట్లు బుగత శివ, అవసరాల దేవి, జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ ఉషా మాధురి, స్థానిక వీఆర్వో అవసరాల కిషోర్, మండల్ లీగల్ సర్వీస్ అథారిటీ ఇంచార్జ్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే విగ్రహానికి ఎమ్మెల్యే దేవ నివాళి

విశాలాంధ్ర - రాజోలు : రాజోలు మాజీ ఎమ్మెల్యే మంగెన గంగయ్య 21వ వర్ధంతిని బుధవారం మలికిపురం సెంటర్‌లో జనసేన సమన్వయ కర్త గుండుబోగుల పెదకాపు ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దేవ వర ప్రసాద్ పాల్గొని మంగెన గంగయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా గంగయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాజోలు నియోజకవర్గ నాయకులు ఘన నివాళి అర్పించారు.

గంటా కృష్ణకు ఎమ్మెల్యే ముప్పిడి పరామర్శ

విశాలాంధ్ర - తాళ్ళపూడి : తాళ్ళపూడి మండల జనసేన పార్టీ అధ్యక్షులు గంటాకృష్ణను పరామర్శించేందుకు కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు తాడిపూడి విచ్చేసారు. ఇటీవల గంటాకృష్ణ గొంతుకకు సర్జరీ చేయించుకున్నారు. ఈ సమాచారం తెలిసి ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు వచ్చారు. మండలంలోని పలు గ్రామాల జనసైనికులు హాజరై ఎమ్మెల్యే ముప్పిడిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు రైతులందరూ కలిసి ధాన్యం డబ్బులు జమ కాలేదని గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు. కలెక్టర్ గారితో మాట్లాడి డబ్బులు త్వరగా వచ్చేలా ఏర్పాటు చేస్తానని తెలిపారు. తాళ్లపూడి మండల టీడీపీ అధ్యక్షులు నామన పరమేశ్వరావు యువగలం టీమ్ కాకర్ల సత్యేంద్ర కూచిపూడి గణపతి, తొండెపు భరత్ టీడీపీ నాయకులు చలపాటి ప్రకాష్ , జనసేన తాళ్లపూడి మండలం లోని వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు. కాగా ఎమ్మెల్యే ముప్పిడి విజయం సాధించిన సందర్భంగా వేగేశ్వరపురం గ్రామ జనసేన అధ్యక్షులు దేవాన సత్యనారయణ మరియు గ్రామ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. సీనియర్ నాయకులు చీర్ల సూర్యచంద్ర రావు, దూసనపూడి రామాంజ నేయులు, తదితరులు పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే దాట్ల

విశాలాంధ్ర - ముమ్మిడివరం : నగర పంచాయతీ పరిధిలోని పల్లిపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు(బుచ్చిబాబు)దర్శించుకున్నారు. పల్లిపాలెం సెంటర్ నుంచి ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజుని భారీ ర్యాలీ తో ఊరేగింపుగా తీసుకువెళ్లి వేదమంత్రాలతో స్వాగతం పలుకుతూ స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు బుచ్చిబాబుని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగిడి నాగేశ్వరరావు, పెనుమత్స జగ్గరాజు, దాట్ల పృథ్వీరాజ్, గొలకోటి దొరబాబు, తాడి నరసింహారావు, గుద్దటి జమ్మి, గోదాసి పుండరీష్, దూడల స్వామినాయుడు, కనుమూరి, ములపర్తి బాలకృష్ణ, విల్ల వీరస్వామి నాయుడు మొదలగు వారు పాల్గొన్నారు.

30న జీ తెలుగులో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌గా ఊరుపేరు భైరవకోన

విశాలాంధ్ర - తూర్పు గోదావరి: జీ తెలుగు ఈ నెల 30వ తేదీన మరో సూపర్ హిట్ హారర్ థ్రిల్లర్ తో మీ ముందుకు ఆసక్తికరమైన కథాంశంతో మిస్టరీ, అడ్వెంచరస్ హారర్ మూవీగా రూపొందిన ఊరు పేరు భైరవకోన ప్రదర్శన కానుందనీ సంస్థ ప్రతినిధులు ఒక ప్రకటనలో తెలిపారు. ఊరు పేరు భైరవకోన' సినిమా కథ బసవ పాత్ర చుట్టూ తిరుగుతుంది బసవ (సందీప్ కిషన్) తన స్నేహితుడు జాన్ (వైవా హర్ష)తో కలిసి ఓ దొంగతనం చేస్తాడు. ఈ క్రమంలో పోలీసుల నుంచి తప్పించుకుంటూ అనుకోకుండా భైరవకోన అనే ఊరిలోకి వస్తారు. భైరవకోన ఊరు ప్రత్యేకత ఏంటి , అక్కడ కనిపించే మనుషులు ఎవరు, గరుడ పురాణంలో కన పడకుండా పోయిన నాలుగు పేజీలకి భైరవకోనకి మధ్య ఉన్న సంబంధం ఏంటి, అనే విషయాలు తెలియాలంటే ఊరు పేరు భైరవకోన సినిమా చూడాల్సిందే అన్నారు. ప్రధాన నటీనటుల అద్భుతమైన నటన ఆకట్టుకునే కథాంశంతో ఫాంటసీ, డ్రామాగా ప్రేక్షకులను అలరించేందుకు 'ఊరు పేరు భైరవకోన' సిద్ధమైందన్నారు. విఐ ఆనంద్ దర్శకత్వంలో ఈ సినిమాలో సందీప్ కిషన్, వర్ష బొల్లమ్మ, కావ్య దాపర్ ప్రధాన పాత్రలు పోషిం చగా, వైవా హర్ష, వెన్నెల కిషోర్, పి. రవికుకర్ ఇతర కీలకపాత్రలు పోషించారు.

పెర్రీ రేవు పాట వాయిదా

విశాలాంధ్ర - సీతానగరం : ప్రజా అభిప్రాయం మేరకు పురుషోత్తపట్నం పెర్రీ రేవు పాట వాయిదా వేస్తున్నట్లు అర్ ఓ శాస్త్రి అన్నారు. మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం పురుషోత్తపట్నం రేవు పాట వేలంపాటను అధికారులు సమక్షంలో మూడు టెండర్లు రాగ అందులో ఒకటి ఐదు సవంత్సారాల అనుభవం లేదు అని తిరస్కరించారు. దీనితో గ్రామ ప్రజలు టెండర్ వేయడానికి మరొక అవకాశం కల్పించాలని అలాగే మండలాలకు ఆదాయం కూడా పెరుగుతుందని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీనితో కాసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడి రసాభాసగా మారింది. దీనిపై అర్ ఓ స్పందిస్తూ ప్రజా అభిప్రాయం, కమిటీ వారి నిర్ణయంతో పెర్రీ పాటను జూలై 9వ తేదీకి వాయిదా వేశారు. ఈ సందర్భంగా అర్ ఓ మాట్లాడుతూ ప్రజా అభిప్రాయం మేరకు పెర్రీ పాటను వాయిదా వేయడం జరిగింది అని అన్నారు. ప్రభుత్వ నిర్ణయించిన విధి విధానాల మేరకు తప్పనిసరిగా పాట పడుకునే వారు పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. అలాగే ఇప్పుడు కొత్త వారు కూడా టెండర్లు వేసుకునే వెసులుబాటు ఉంది అని అన్నారు. మీకేమైనా సందేహాలుంటే సీతానగరం మండలం పరిషత్ కార్యాలయం అధికారులను అడిగి తెలుసుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలవరం, సీతానగరం ఎంపీపీలు సుంకర వెంకట రెడ్డి, గుర్రాల జ్యోత్స్న, ఎంపిడిఓలు కృష్ణ ప్రసాద్, శ్రీను, ఏ ఓ గోపాల్, సీనియర్ అస్సిటెంట్ శ్రీనివాస్, కార్యదర్శిలు కొండల రావు, ముని దీప్తి, పాట దారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో ఎమ్మెల్యే పరిచయ సమావేశం

విశాలాంధ్ర - తాళ్లపూడి : జిల్లా పరిషత్ నుంచి మండలానికి జమ అయ్యే సినరేజి కూడా రాష్ట్ర ప్రభుత్వం జమచేసుకోవట మేమిటని, పంచాయతీలకు నిధులు లేకుండా చేయటం దారుణమని, తాళ్ళపూడి మండల పరిషత్ ఆర్థిక పరిస్థితి పంచాయతీల కంటే హీనంగా ఉందని దీన్ని ఓ కొలిక్కి తీసుకు రావటానికి పార్టీలకు అతీతంగా అధికారులు, పాలకులు నాయకులు కలిసిపని చేయాలని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు అన్నారు. ఎమ్మెల్యే గా గెలుపొందిన తరువాత నాయకుల తోను, అధికారులతోను పరిచయ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యే కు తాళ్ళపూడి ఎంపీపీ జొన్నకూటి పోసిరాజు, ఎంపీడీఓ టి.వి.బి.రమణ పుష్ప గుచ్చం తో స్వాగతం పలికారు. ముందుగా ఆయన పార్టీ నాయకులు తో మండల సమస్యలపై చర్చించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ నేపథ్యంలోనే ఆయన మాట్లాడుతూ తన ఎన్నికల ప్రచారం లో గ్రామాల్లో తిరుగుతున్నప్పుడు అనేక సమస్యలు గుర్తించానని తిరుగుడు మెట్ట గ్రామంలో రహదారులు చాలా పాడై పోయాయని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. జన సేన పార్టీ రావూరుపాడు ఎంపీటీసీ హరిబాబు, తాళ్ళపూడి ఎంపీపీ పోసి రాజు, టీడీపీ మండల అధ్యక్షులు నామన పరమేశ్వర రావు ఎంపీడీఓ రమణ తదితరులు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేస్వరరావుతో ఉన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యం

విశాలాంధ్ర - తాళ్లరేవు : తాళ్ళరేవు మండలం సుంకరపాలెం గ్రామంలో విద్యతోనే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ నాయకులు మోపురి శ్రీనివాస్ కిరణ్ అన్నారు. తాళ్లరేవు మండలం సుంకరపాలెం బాబా నగర్ ప్రభుత్వ పాఠశాలలో మోపురి శ్రీనివాస్ కిరణ్ తన సొంత ఖర్చుతో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు గ్రామ పెద్దలు, విద్యా కమిటీ చైర్మన్ ఉపాధ్యాయులు మాట్లాడారు. శిధిలావస్థకు చేరిన పాఠశాల పరిస్థితి గురించి గ్రామస్తులు మోపిరి శ్రీనివాస్ కిరణ్ దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల భవన నిర్మాణం ప్రభుత్వం ద్వారా పూర్తి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని, అంతే కాకుండా అవసరమైతే తన సొంత నిధులతో అదనపు తరగతి గదులు నిర్మించేందుకు అన్ని విధాల సహకరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బోయిడి వేణుగోపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, తల్లితండ్రులు పాల్గొన్నారు.

సామాజిక సేవలో సంజీవ్ హోమియోకేర్ వైద్యులు

విశాలాంధ్ర - మామిడి కుదురు : హోమియోకేర్ వైద్యులుగా సేవలు అందిస్తూనే సామాజిక సేవా కార్య క్రమాలు చేపడుతూ పలు పురు మన్నలు పొందుతు న్నారు. ఈదరాడ గ్రామానికి చెందిన సంజీవ్ హెూమియోకేర్ వైద్యులు డాక్టర్ చిక్కం సత్య సంజీవ్ వివరాల్లోకి వెళ్తే అదే గ్రామానికి చెందిన దొడ్డావరపు వెంకటేశ్వరరావు అనే వ్యక్తి మృతి చెందడంతో అతని కుటుంబానికి అండగా నిలవాలని భావిం చిన డాక్టర్ సంజీవ్, అతని స్నేహితులు, బంధువులు సమకూర్చిన 40 వేలు రూపాయల నగదును మృతుడి కుమార్తెలకు అందజేసి తమ సేవా గుణాన్ని చాటుకున్నారు. అదేవిధంగా కిడ్నీ వ్యాధి గ్రస్తుడైన కొర్లపాటి శ్రీరామమూర్తి డయాలిసిస్ నిమిత్తం 10 వేల రూపాయలు నగదును ఈదరాడలో అందిం చారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామని డాక్టర్ సంజీవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంబాబు, మాజీ ఎంపీటీసీ యేరుబండి లక్ష్మయ్య, యేరుబండి బాబి, సాధనాల సుబ్బారావు, లంకలపల్లి సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రధానోపాధ్యాయులతో ఎంఈఓ సమీక్ష

విశాలాంధ్ర - కరప : స్థానిక మండల ప్రజా పరిషత్ చంద్రన్న సమావేశ మందిరంలో మండలంలోని 65 పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమీక్ష నిర్వహించా మని మండల విద్యాశాఖ అధికారి కేబికృష్ణవేణి తెలిపారు. ఈ సందర్భంగా కృష్ణవేణి మాట్లా డుతూ ఈనెల 24 నుండి జూలై 25 వరకు పాఠశాలలలో విద్యార్థులు ప్రవేశం కోసం ఎన్రో ల్మెంట్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించబడుతుందని, ఈ కార్యక్రమానికి అంగ న్వాడి వర్కర్లు, సచివాలయ సిబ్బంది, సిఆర్పిలు పాల్గొ ని పిల్లలు హాజరు శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలి అన్నారు. ఎం ఈఓ 2 పి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు ప్రధానోపా ధ్యాయులు పాఠశాలల భద్ర పరిధిలో ఉన్న ఇంటిం టికి వెళ్లి తల్లిదండ్రులు కలిసి పిల్లల చేర్పించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని ఆయన తెలిపారు.

నిజాయితీని చాటుకున్న మహర్షి స్కూలు విద్యార్థులు

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని బుధవారం రోజున ఉదయం ఆత్రేయపురం గ్రామం ధనరాజ్ మలుపు వద్ద పడి ఉన్న సెల్ ఫోన్ చూసి, మహర్షి స్కూల్ విద్యార్థులు సదరు సెల్ ఫోన్‌ను ఆత్రేయపురం పోలీసులకు నిజాయితీగా అప్పగించడం జరిగినది. సదరు సెల్ ఫోన్ తీసుకువచ్చిన విద్యార్థులను ఆత్రేయపురం ఎస్సై ఎస్ శ్రీనివాసు అభినందించినారు. ఆ తర్వాత సెల్ ఫోన్ పోగొట్టుకున్న విద్యార్థికి ఫోన్‌ను ఇవ్వడం జరిగినది. ఈ విధంగా ప్రతి ఒక్కరూ నిజాయితీతో జీవించాలని ఆత్రేయపురం ఎస్ఐ శ్రీనివాసు సూచించారు.

డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెం రూరల్ సిఐ, ఆత్రేయపురం ఎస్సై, కొత్తపేట ఎస్సై కలిసి డ్రగ్స్ పై అవగాహన ర్యాలీ కొత్తపేట పట్టణంలో నిర్వహించినారు. 26వ తేదీన రావులపాలెం రూరల్ సిఐ ఎమ్ రాంకుమార్, ఆత్రేయపురం ఎస్‌హెచ్‌ఒ ఎస్ శ్రీనివాసు, కొత్తపేట ఎస్‌హెచ్‌ఓ అశోక్ కలిసి డ్రగ్స్ మరియు మత్తు పానీయాలు పై ర్యాలీ నిర్వహించినారు. సదరు ర్యాలీలో యువత ఏ విధంగా డ్రగ్స్‌కు మత్తు పానీయాలకు ప్రభావితం అవుతున్నారు. వాటి వల్ల కలిగే నష్టాలు ఏ విధంగా ఉంటాయో మరియు యువత డ్రగ్స్ బారిన పడకుండా ఏ విధంగా ఉండాలో సూచించారు. డ్రగ్స్ సేవించడం వలన మత్తు పానీయాలకు అలవాటు పడటం వల్ల యువత భవిష్యత్తులో వివిధ సమస్యలకు ప్రలోభాలకు గురై తమ భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని సదరు మత్తు పానీయాలు సేవించడం వలన ఆరోగ్య సమస్యలు ఎదుర్కొని నష్టపోతున్నారని తెలియజేసినారు. యువత మత్తుకు బానిసలు కాకుండా డ్రగ్స్‌కు దూరంగా ఉంటే మంచి ఫలితాలు సాధిస్తారని మత్తు పానీయాలు సేవించడం వలన ఏకాగ్రత కోల్పోయి మత్తుకు బానిస అయ్యి జీవితం పాడు చేసుకుంటున్నారని తెలియజేశారు. ఈ ర్యాలీలో ఆత్రేయపురం మరియు కొత్తపేట పోలీస్ సిబ్బంది మరియు మహిళా పోలీసులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

విశాలాంధ్ర - పెరవలి : మండలంలోని నడిపల్లి నడిపల్లి కోట గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవా సమితి పాలకొల్లు వారి సహకారంతో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బీర సత్యవేణి రాజు సామాజికవేత్త చిర్రా గోపాల్ పాఠశాల ఉపాధ్యాయులు ఆచార్యమాస్టారు,సుశీల టీచర్ ఈనోట్ బుక్స్ పంపిణీకి ప్రోత్సహించినటువంటి పెదపోలు రాము మాస్టర్ పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలతో పౌష్టికాహారం అందచేయాలి

విశాలాంధ్ర - గోపాలపురం : విద్యార్థులలో విద్యా ప్రమాణాలతో పాటు ఆరోగ్య పరిరక్షణలో పౌష్టికాహారము మెనూ ప్రకారం అందించాలని డిఈఓ వాసుదేవ రావు ఆదేశించారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసుదేవ రావు, డివైఈవో తిరుమల దాసు సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న భోజన ఏర్పాట్లు, పరిసరాల పరిశుభ్రత ను పరిశీలించారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి నూతన ప్రభుత్వంలో విద్యాపట్ల వచ్చే మార్పులతో పాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మన పాఠశాలలో గుణాత్మకమైన విద్యను అందించి సత్ఫలితాలు సాధించాలన్నారు. అనంతరం మధ్యాహ్న భోజన పథకము, మెనూ నిర్వహణ, పాఠశాల పరిశుభ్రత, విద్యార్థుల సామర్థ్యాలు, తదితర అంశాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారులు శ్రీనివాసరావు, మహేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సత్య ప్రభకు ఘన స్వాగతం

విశాలాంధ్ర - ఏలేశ్వరం : ఇటీవల సార్వత్రిక ఎన్నికల్లో సమీప ప్రత్యర్థి, వరుసకు తాతయ్యపై 38 వేల పై చిలుకు ఓట్లతో గెలుపొంది ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం అనంతరం మొదటి సారిగా ప్రత్తిపాడు నియోజకవర్గానికి వస్తున్న వరుపుల సత్య ప్రభకు ఏలేశ్వరం మండలంలో ఘన స్వాగతం లభించింది. ఆమెకు దారి పొడవునా గజమాలలు, హారతులతో కూటమి నాయకులు కార్యకర్తలు ప్రజల నుండి అపూర్వ స్వాగతం లభించింది. ఈ విజయోత్సవ ర్యాలీ ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో తొలుత జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభలు అభయాంజనేయ స్వామి దర్శనం అనంతరం ర్యాలీ ప్రారంభమై ఏలేశ్వరం మండలంలోని కొత్త ఎర్రవరం, తిరుమాలి, లింగంపర్తి, భద్రవరం, పెద్దశంకర్లపూడి, చిన్నశంకర్లపూడి, లంపకలోవ, ఉత్తరకంచి, రాచపల్లి, ఒమ్మంగి గ్రామాల మీదుగా ప్రత్తిపాడు చేరుకుంది. స్వాగతం పలికిన వారిలో జనసేన నియోజకవర్గం వరుపుల తమ్మయ్య బాబు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వాత్సవాయి సూర్యనారాయణ రాజు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, కౌన్సిలర్‌లు బొద్దిరెడ్డి గోపాలకృష్ణ, మూది నారాయణస్వామి, అలమండ చలమయ్య, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఉమ్మిడి వెంకట్రావు, ప్రముఖ వైద్యులు సఖిరెడ్డి విజయబాబు, ఎస్వివి సుబ్బరాజు, చిక్కాల లక్ష్మణరావు తదితరులు ఉన్నారు.

రైతులకు నగదు ప్రోత్సాహకం

విశాలాంధ్ర - యానాం : యానాం వ్యవసాయ శాఖ మరియు రైతు సంక్షేమం కార్యాలయంలో (2023-24) సంవత్సరమునకు వరి పండించు పంట ప్రోత్సాహక నగదు అపరాలు పండించు జనరల్ & ఎస్‌సి కేటగిరి, పశుగ్రాసం పండించు రైతులకు మరియు కొబ్బరి పండించు రైతులకు మొత్తం 331 మంది రైతులకు 460 ఎకరాలకు రూ.24,14,232/- రైతులకు బ్యాంకు అకౌంట్ల ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు, యానాం ప్రాంతీయ పరిపాలనధికారి అర్ మునిస్వామి, వ్యవసాయశాఖ డిప్యుటీ డైరక్టరు డా జె శివశుబ్రమనియన్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లాడి కృష్ణారావు రైతులనుద్దేశించి ప్రసంగిస్తూ ముఖ్యంగా యానాం లింకింగ్ చానల్ రెండోవిడతా పనులు భీమ్ నగర్ సొసైటీ భూములు, ఫరంపేట సొసైటీ భూములు, దరియాలతిప్ప సొసైటీ భూములకు నీరు అందించే పథకము అంచానాలు సిద్ధం చేస్తున్నారని అది కూడా త్వరలోనే పూర్తి చేస్తామని, దరియాలతిప్ప సొసైటీ భూముల వరద రక్షణ గట్టు రిపేరు నిమిత్తం భారతప్రభుత్వం ద్వారా నిపుణుల బృందం యానాం సందర్శించి వాటికి శాశ్వత పరిష్కారం చేసేలాగా చూస్తానని అన్నారు.

డ్రగ్స్ పై అవగాహన

విశాలాంధ్ర - రావులపాలెం : రావులపాలెం గవర్నమెంట్ జూనియర్ కాలేజ్‌లో రావులపాలెం పట్టణ సీఐ జేమ్స్ మరియు రాజేష్ ఎస్ఐ వారి సిబ్బంది , కాలేజీ ప్రిన్సిపాల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించి కాలేజీ వద్ద నుండి ర్యాలీగా కెవిఆర్ సెంటర్ వరకు మెయిన్ రోడ్డుపై ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి డ్రగ్స్ రహిత ఆంధ్ర ప్రదేశ్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సుమారు 150 మంది విద్యార్థులు పాల్గొని, ర్యాలీ నిర్వహించారు.

సాయి హెల్త్ కేర్‌లో ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించిన ఎమ్మెల్యే జ్యోతుల

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక రాజమండ్రి రోడ్‌లోని సాయి హెల్త్ కేర్‌లో పలు వైద్య విభాగాలకు వర్తించేలా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆరోగ్యశ్రీ పథకం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంతంలో సాయి హాస్పిటల్ బ్రాంచి ప్రారంభించి పలు వైద్య సేవలు అందిస్తున్న సాయి హాస్పిటల్ అధినేత విజయ్‌కుమార్‌కి శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అన్నారు. ఎమ్మెల్యేగా మొట్టమొదటి ప్రారంభోత్సవం పేదలకు ఉచితంగా వైద్యం అందించే ఆరోగ్యశ్రీని ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీలో గైనకాలజీ, చిన్నపిల్లల విభాగం, జనరల్ సర్జరీ, ఇఎన్టి వంటి ముఖ్యమైన విభాగాలకు ఆరోగ్యశ్రీ వర్తించడం ఈ ప్రాంత ప్రజలకు శుభపరిణామని అన్నారు. హాస్పిటల్ ఎండి విజయ్‌కుమార్ మాట్లాడుతూ పట్టుదల కార్య దీక్షతా గల వ్యక్తి ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అని మేము చదువుకు నేటప్పటి నుంచి ఆయన చేస్తున్న ప్రజా సేవ కార్యక్రమాలు చూస్తూనే పెరిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, కొత్త భైరవ కృష్ణ, కొత్త కొండబాబు, ముంద్రుఎర్రబాబు, వేములకొండ జోగారావు, తులా రాము, కందుల బాబ్జి, కంటే సురేంద్ర, యర్రంశెట్టి బాబ్జి, ఉండవల్లి వర ప్రసాద్, బొండా రాజేష్, రాయి సాయి, సాంబ తుల చంద్రశేఖర్, ఉప్పలపాటి బులబ్బి, సేవా బుల్లి దొర, చాట్ర రాజు జగ్గారావు, వల్లెపు అన్నవరం పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

విశాలాంధ్ర - రాజానగరం : తమ నివాసాలతో పాటు పరిసరాల పరిశుభ్రత ప్రజలందరి బాధ్యత అని రాజానగరం సచివాలయం కార్యదర్శి మేక ప్రసాద్ బాబు అన్నారు. తూతూమంత్రంగా పారిశుధ్య వారోత్సవాలు అనే విశాలాంధ్రలో బుదవారం వచ్చిన వార్తకు స్పందన లభించింది. మండల కేంద్రమైన రాజానగరం,సూర్యారావు పేట,శ్రీరాంనగర్ నందు జరుగుతున్న పారిశుధ్య పనులను రాజానగరం సచివాలయం కార్యదర్శి మేక ప్రసాద్ బుదవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని పారిశుధ్య సమస్యలు ఏమైన ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.దీనిలో భాగంగా శానిటేషన్, వాటర్ ట్యాంక్ క్లీనింగ్ కార్యక్రమంలో పాల్గొని సిబ్బందికి పలు సూచనలు అందించారు.అంటురోగాలు వ్యాపించకుండా రోడ్లపై బ్లీచింగ్ పిచికారి చేయించారు, దోమల బెడద నివారణకు డ్రెయిన్లు పూడిక పనులు, ఏపుగా పెరిగిన తుప్పలను దగ్గర ఉండి నరికించారు.ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో డివైఈఓ అకస్మిక తనిఖీ

విశాలాంధ్ర - సీతానగరం : మండలంలోని వంగలపూడి గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం డివైఈవో నారాయణ ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దీనిలో భాగంగా పాఠశాలలో జరుగుతున్న నాడు నేడు పనులు మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అలాగే భోజనం నాణ్యతను పరిశీలించడానికి డివైఈవో సైతం విద్యార్థులతో కలిపి భోజనం చేశారు. ఈ సందర్భంగా డివైఈవో నారాయణ విలేకరులతో మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగానే ఈ పాఠశాలను నాడు నేడు పనులు పరిశీలించడం జరిగిందని అన్నారు. దీనిలో విద్యార్థులకు మరుగు దొడ్లు, నీటి వసతి ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. అలాగే మండల వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లోనూ పూర్తిస్థాయిలో నాడు నేడు పనులు పూర్తి కాలేదని త్వరలోనే నిధుల విడుదల కాగానే పనులను వేగవంతం చేస్తామని అన్నారు. నాడు నేడు పనులలో అవకతవకలకు పాల్పడితే సర్వ శిక్ష అభియాన్ నిర్వహించే అడిట్ లో వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. జూలై 25 వరకు ప్రత్యేక డ్రైవ్ ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులను చేర్పించడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిం చడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి హెచ్ ఎమ్ మమత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం

విశాలాంధ్ర - కాకినాడ : అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కాకినాడ జిల్లా సూపరింటెండెంట్‌అఫ్ పోలీస్ సతీష్‌కుమార్, ఐపిఎస్, ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిరోధించడం పై ప్రజలకు అవగాహన కల్పించు నిమిత్తం ఈ అంతర్జాతీయ మాదకద్రవ్యాల వ్యతిరేక దినోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలి ఉదయం 8 గం.లకు కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయం నుండి భానుగుడి సెంటర్ వరకు జరిగింది. ఈ సందర్భంగా ఎడిడిఐ ఎస్‌పి ఎస్ఈబి కె శ్రీలక్ష్మి, విద్యార్థులు అందరితోను మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. కాకినాడ జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఐపిఎస్ మాట్లాడుతూ విద్యార్థులు అందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలి అని, సదరు మాదకద్రవ్యాలకు బానిసలైన వారిని గుర్తించి వార్కి కౌన్సిలింగ్ ఇచ్చి సరియైన మార్గంలోనికి తీసుకురా వాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎడిడిఐ ఎస్‌పి ఎస్ఈబి కె శ్రీలక్ష్మి, డిస్ట్రిక్ట్ డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ ఇన్చార్జి, సైకాలజిస్ట్ డా సుందరరాజు, ఆదిత్య నర్సింగ్ కాలేజ్ డైరెక్టర్ డా సుగుణ, గవర్నమెంట్ ఐటిఐ ప్రిన్సి పాల్ ఎంవిజి వర్మ, ఆర్కే నర్సింగ్ కాలేజ్ ఇంచార్జ్ జాన్ లివింగ్ స్టన్, శ్యాం ఇన్స్టిట్యూట్ పిఇటి కాంతారావు (ఆర్ఇటి ఎస్ఎల్) మరియు ఆర్కే నర్సింగ్ కాలేజ్, ఆదిత్య నర్సింగ్ కాలేజ్ విద్యార్థినిలు, గవర్నమెంట్ ఐటిఐ శ్యామ్ ఇన్స్టిట్యూట్ విద్యార్థి, విద్యార్థినిలు, డిస్ట్రిక్ట్ డ్రగ్ ఎడిక్షన్ సెంటర్ సిబ్బంది, ఎస్ఇబి, డిఎఆర్ సిబ్బంది మరియు సివిల్ పోలీస్ సిబ్బంది పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

ఎమ్మెల్యే ఆనందరావు పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర - అమలాపురం : ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనంద రావు పుట్టినరోజు వేడు కలు బుధవారం నాడు అంగరంగ వైభవంగా జరిగాయి. సత్యనారా య ణ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై

ఆనందరావుకు తెలుగు దేశం, జనసేన బీజేపీ నాయకులు పోటీలుపడి బర్త్డే కేకులు కట్ చేయించి శుభా కాంక్షలు తెలిపారు. తన విజయంలో కీలక భూమిక పోషించిన రమణబాబుకు ఎమ్మెల్యే ఆనందరావు కృతజ్ఞ తలు తెలిపారు. మండేలా బాబీ ఇంటివద్ద ఆనంద రావు కేక్ కట్ చేశారు. బాబీ కుటుంబ సభ్యులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బాబీ ఏర్పాటు చేసిన 100 చీరలను మహిళలకు పంచిపెట్టారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు యాళ్ల దొరబాబు మోకా వెంకట సుబ్బారావు శుభాకాంక్షలు తెలిపారు వేలాదిగా తరలి వచ్చిన కార్యకర్తలు అభిమానులతో రోడ్లు కిక్కిరిసిపోయి ట్రాఫిక్ స్తంభించింది కార్యక్రమం లో అల్లాడ స్వామి నాయుడు, గంధం పల్లంరాజు, దున్నాల దుర్గ, బొర్రా చిట్టిబాబు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు నియోజకవర్గ వ్యాప్తంగా అభిమానులు ఆనందరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.